**పదవతరగతి సంగ్రహణాత్మక మూల్యాంకనం : : జూన్ 2021**

**సాంఘిక శాస్త్రం – పేపరు – I&II**

**మాదిరి ప్రశ్నా పత్రం-1**

**(తెలుగు మాధ్యమం)**

సమయం: గం. 3-15 ని.లు　　　　　　　　　　　　గరిష్టమార్కులు: 100

నిబంధనలు:

1. సమాధానాలు రాయడానికి 3-00 గంటలు. అదనంగా ప్రశ్నా పత్రం చదవడానికి 15 నిమిషాలు కేటాయించడం జరిగింది.
2. ప్రశ్నాపత్రంలో 4 సెక్షన్ లు ఉన్నాయి
3. సెక్షన్ -IV లో అంతర్గత ఎంపిక ఉంటుంది.

## సెక్షన్ – I

**NOTE:**

1. **ఈ సెక్షన్ లో ఏదైనా ప్రశ్నకు ఒకటి కంటే ఎక్కువసార్లు సమాధానం వ్రాస్తే మునుపటి సమాధానం మాత్రమే పరిగణింపబడుతుంది.**
2. **అన్ని ప్రశ్నలకు సమాధానం వ్రాయండి**　　　　**12X1=12**
3. **ప్రతి ప్రశ్నకు 1 మార్కు**

1. హిమాలయా నదుల పేర్లను వ్రాయండి.
2. తలసరి ఆదాయంను నిర్వచించుము.
3. అంతిమ వస్తువు అనగా ------,

(అ) టైరు　(ఆ) చక్రము　(ఇ) ఇంజను　(ఈ) కారు

4. జర్మనీ పార్లమెంటును ఏమని పిలుస్తారు?

   (అ)లోక్ సభ (ఆ) డ్యూమా (ఇ) రీచ్ స్టాగ్ (ఈ) సెనేట్

5. మార్షల్ ప్రణాళిక అనగానేమి?

6. మే 4 వతేదీ ఉద్యమము అంటే ఏమిటి?


7. "పాకిస్తానుకు" ఆ పేరుపెట్టినవారు ఎవరు?

8. ఏ సంవత్సరంలో రాజ్యాంగము అమలులోనికి వచ్చింది.?

| | |
|---|---|
| 26 నవంబరు 1949 | రాజ్యంగమును ఆమోదించబడింది |
| 26 జనవరి 1950 | రాజ్యాంగము అమలులోనికి వచ్చినరోజు |

9. మీ ప్రాంతంలో ఎవరైనా వలసదారులుంటే? వారి వలసలకుగల కారణాలు పేర్కొనుము.

10.క్రింద పేర్కొన్న బార్ డయాగ్రాంను పరిశీలించి క్రింది ప్రశ్నలకు జవాబులిమ్ము.




ప్రశ్న: గ్రామీణ భారతదేశంలో ఎంత శాతం ప్రజలు అవసరమైన దానికంటే ఎక్కువ కేలరీలను వినియోగిస్తున్నారు?

11.ఉత్పత్తి కారకాలను పేర్కొనుము?

12.దిగువ భారతదేశ పటంలో చిప్కో ఉద్యమానికి సంబంధించిన రాష్ట్రాన్ని గుర్తించండి.




## సెక్షన్ -II

**గమనిక:**

**1. అన్ని ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి**

**2. ప్రతి ప్రశ్నకు 2 మార్కులు** **8X2=16**

13.ఆర్టీఐ చట్టం ఏ సంవత్సరంలో రూపొందించబడింది? ఆర్టీఐ అంటే ఏమిటి?


14.సామూహిక వ్యవసాయం అంటే ఏమిటి?

15.సేవారంగాన్ని నిర్వచించుము.

16.అత్యధిక అక్షరాస్యత కలదు గల రాష్ట్రం ఏది?

17.సర్ధార్ వల్లభాయ్ పటేల్ లో లోని ఏసుగుణాన్ని నీవు సమర్థిస్తావు.

18.దిగువ భారతదేశపటంలో ఏ రాష్ట్రంలో అత్యధిక జనసాంద్రత కలదోగుర్తించుము.



19. ఒక వేళ మిలియన్లకొద్దీ ప్రజలు ఆవాసం లేక ఇబ్బందులుపడుతుంటే పరిస్థితి ఎలా ఉంటుంది. వారి పునరావాసానికి భూమి ఎక్కడుంది? వారు ఎలాంటి వృత్తి చేపడుతారు?

20.క్రింది పేరాను చదివి దిగువ ప్రశ్నకు సమాధానము వ్రాయుము.

| |
|---|
| ఈ సమస్యలతో కాంగ్రెస్ సతమతమై పోయింది. అనేకమంది కాంగ్రెస్ నాయకులు హిట్లర్ని, ముస్సోలినిని, ఫాసిజాన్ని వ్యతిరేకించారు. ఇతర స్వతంత్ర దేశాలను జయించటానికి ప్రయత్నిస్తున్న ఫాసిస్టు శక్తులను ఎదుర్కోవాలన్న కృతనిశ్చయంతో వాళ్ళు ఉన్నారు. భారతదేశానికి సంపూర్ణ స్వాతంత్ర్యం (కనీసం మాట అయినా) ఇవ్వకుండా ఫాసిస్టులపై తమ పోరాటంలో భారతదేశం మద్దతు ఇవ్వాలని కోరుకోవడంలో అవలంబిస్తున్న ద్వంద్వ ప్రమాణాలను బ్రిటిష్ ప్రభుత్వం గుర్తిస్తుందని కాంగ్రెస్ ఆశించింది. |

ప్రశ్న: నీ ఆలోచనల ప్రకారం కాంగ్రెస్ ఎందుకు రెండవ ప్రపంచయుద్ధంలో పాల్గొనాలని నిర్ణయించింది.

## సెక్షన్ – III

**గమనిక:**

1. **అన్నిప్రశ్నలకు సమాధానం ఇవ్వండి**
2. **ప్రతిప్రశ్నకు 4 మార్కులు** **8X4=32**

21.ఆంధ్రప్రదేశ్ లోని ఏ ప్రాంతంలో అధిక జనసాంద్రతకలదు? అందుకుగల కొన్ని కారణాలను పేర్కొనుము.

22.రాచరిక ప్రభుత్వాన్ని కూలదోశాక చైనాలో రెండురకాల ప్రభుత్వాలు ఏర్పాటయ్యాయి. వీటి మధ్య పోలికలు తేడాలు ఏమిటి?

23.మీ ప్రాంతంలోని కాలానుగుణ వలసల గూర్చి వివరించుము.

24.ప్రస్తుత ప్రజాపంపిణీ వ్యవస్థను మెరుగుపరచడానికి నీవు కొన్ని సూచనలు చేయుము.

25.రాజ్యాంగ రూపకల్పనలో భారత ప్రజలందరూ పాల్గొనవచ్చని మీరు అనుకుంటున్నారా?

26.క్రింది దేశాలను ప్రపంచపటంలో గుర్తించుము.

1. యు.ఎస్.ఏ 2. యు.ఎస్.ఎస్.ఆర్ 3. జపాన్ 4. ఇంగ్లాండ్



27.సాంఘికశాస్త్రం చదివే విద్యార్థిగా “గ్రీన్ పీస్ ఉద్యమాన్ని” ఎలా సమర్థిస్తావు?

28.ఎందుకు అందరు అవ్యవస్థీకృత రంగంకన్నా, వ్యవస్థీకృతరంగాన్ని ఇష్టపడుతారు?

## సెక్షన్ – IV

**గమనిక:**

1. **అన్ని ప్రశ్నలకు సమాధానం ఇవ్వండి.** **8X5=40**
2. **ప్రతి ప్రశ్నకు 8 మార్కులు కలిగిఉంటుంది.**
3. **వీటిలో అంతర్గత ఎంపిక కలదు.**

29.క్రింది పేరాను చదివి స్వాతంత్ర్య పోరాటకాలంలో భారతదేశం ఎదుర్కొన్న సవాళ్ళుగూర్చి నీ స్వంతమాటలలో వ్రాయుము.

| |
|---|
| భారతదేశ స్వాతంత్ర అనంతర చైత్రలో తొలి సంవత్సరాలు నిర్ణయాత్మక పాత్రను పోషించాయనటంలో సందేహం లేదు. దేశ ఐక్యత, సమగ్రతను కాపాడటం, సామాజిక, ఆర్థక మార్పులను తీసుకురావడం, ప్రజాస్వామిక వ్యవస్థ పనిచేసేలా చూడటం అన్నవి దేశ నాయకత్వం ముందున్న ప్రధాన సవాళ్ళు. ఈ సమస్యలు ఒకదానికొకటి సంబంధం ఉండి, సమతౌల్యం దెబ్బతినకుండా జాగ్రత్తలు తీసుకోవలసి వచింది. |

sakshieducation.com

(లేదా)

క్రింది పేరాను చదివి దిగువ ప్రశ్నకు జవాబు వ్రాయుము.

| |
|---|
| 'భూమి ఎవరికీ కేటాయింపబడి లేదు. ఎవరికీ బహుమతిగా కట్టబెట్టలేదు. తమ హృదయాలలో దానిని జయించగల సాహసం, దానిని కాపాడుకోగల బలం, దానిని దున్నగల శ్రమ చెయ్యగల ప్రజలకు దేవుడు దానిని ఉద్దేశించాడు. ప్రపంచం ప్రాథమిక హక్కు దానికి శక్తి ఉన్నంతవరకు జీవించటానికి ఉన్న హక్కు. ఈ హక్కు ఆధారంగా బలమైన జాతి తన జనానికి తగినట్టు సరిహద్దులను విస్తరించుకొంటుంది. |


ప్రశ్న : ప్రపంచంశక్తిమరియుబలంఉన్న వారికిమాత్రమేచెందినదనిమీరుఅనుకుంటున్నారా? వ్యాఖ్యానించండి.

30.యుఎస్ఎ, ఇంగ్లాండ్, ఫ్రాన్స్మదలైనవ్యవసాయకార్మికులపరిస్థితిభారతీయవ్యవసాయకార్మికులమాదిరిగానేఉందనిమీరు అనుకుంటున్నారా?

(లేదా)

క్రింది గ్రాఫ్ ను పరిశీలించి దానిపై మీ స్వంత మాటలతో వ్యాక్యానించుము.

గ్రాఫ్ : 2 ఆయుధ పోటీ




1880–1914 మధ్య ప్రధాన శక్తులైన జర్మనీ, ఆస్ట్రియా–హంగరీ, బ్రిటన్, రష్యా, ఇటలీ, ఫ్రాన్స్‌ల సైనిక ఖర్చు (మూలం: టైమ్స్ ప్రపంచ చరిత్ర అట్లాసు,లండన్, 1978)

31.ద్వీపకల్పపీఠభూమియొక్కభౌతికలక్షణాలనువివరించండి?

(లేదా)

నిరుద్యోగము అన్న భావనను నీవు ఎలా అర్థం చేసుకొంటావు? పట్టణ మరియు గ్రామీణ ప్రంతాల నిరుద్యోగితపై కొన్ని ఉదాహరణలిమ్ము.

32.మీరుయుద్ధఫలితాలనుప్రజలకువెల్లడించాలనుకుంటున్నారు.మీరుచెప్పేనాలుగుఅంశాలనుమీ స్వంతంగాతయారుచేసినపోస్టర్‌లోఅమర్చండి.?

(లేదా)

తీవ్ర ఆర్థికమాంద్యంసమయంలోజర్మనీఏసవాళ్లనుఎదుర్కొంది?మరియునాజీపాలకులు, హిట్లర్ దీనిని ఎలా ఉపయోగించుకుంటున్నారు.?

33.భారతదేశ పటంలోఈక్రిందివాటినిగుర్తించండి.

i. త్రిభుజాకారపీఠభూమి
ii. అతిపెద్దద్వీపకల్పనది.
iii. భారతప్రైమ్మెరిడియన్
iv. చోటనగ్పూర్పీఠభూమి

(లేదా)

ఇచ్చినప్రపంచపటంలోఈక్రిందిదేశాలనుసూచించండి.

i. చైనా
ii. జర్మనీ
iii. ఇటలీ రాజదాని
iv. రష్యా.